# మీ అందరి ఆశీర్వాదంతో నా గెలుపు ఖాయం

- రూ.100కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తా
- మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- సిద్దిపేటలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



సిద్దిపేట, మార్చి 29: ''మీ అందరి ఆశీ్వ రాదంతో మెదక్ ఎంపీగా నా గెలుపు ఖాయమైంది. నాకు నమ్మకం ఉంది, మీ బిడ్డనైన నన్ను గెలిపించాలి'' అని మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని కొండమల్లయ్య గార్డెన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువుల కోసం రూ100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2002 నుంచి 2022 వరకు 11ఏండ్లుగా మెదక్ జిల్లాతో అనుబంధం ఉందన్నారు. సేవ చేసేందుకే మెదక్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఆసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మించి రూ.1కే పేదలకు ఆందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను త్వరగా ప్రజలకు చేరాలనే లక్ష్యంతో పనిచేశానన్నారు. కేసీఆర్,టీహెచ్ఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మెదక్ ఎంపీ టికెట్ ఇస్తానని అంటే కాదని కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావుపై నమ్మకంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

**కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు. పార్టీ నుంచి ఇప్పుడు పోయేదంతా పోల్లు అని ఉన్నదంతా గట్టి అన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నాయకత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పోరాటం చేస్తారన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం



మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి

రాయపోల్, మార్చి 29: మెదక్ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి అన్నారు. శుక్రవారం దుబ్బాకలో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరులలో మాట్లాడారు. ఉద్యమాలకు మొదటి నుంచి మెదక్ జిల్లాకు మంచి పేరు ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా మార్చిన ఘనత గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

# సంఘాలను బలోపేతం చేయాలి



సభ్యత్వ జాబితాను ముదిరాజు సంఘం నాయకులకు అప్పగిస్తున్న పిట్టల రవీందర్

కొమురవెల్లి, మార్చి 29: మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ( ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటులో భాగంగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ, చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వంటి సదుపాయాలు కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి, ప్రకృతి పర్యావరణ సంస్థ మత్స్యకార సంఘాల ప్రాజెక్టు ఇన్‌చార్జి నారదాసు ఈశ్వర్, కొండపాక ఫిషరీస్ చైర్మన్ తిరుపతిరాజు, ముదిరాజు సంఘం శ్రీనివాస్, సెక్రటరీ గీస చిన్న భిక్షపతి, గ్రామాల మత్స్యకార డైరెక్టర్లు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన 'వార్షికోత్సవ' సంబురం



వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 29: మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. హెచ్ఎం రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలకు మద్దూరు షేక్ యూనూస్‌అహ్మద్‌అలీ హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింహారెడ్డి, విద్యావేత్త ప్రతికంఠం రామ్మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ శారద, మాజీ చైర్మన్ అన్నోజు భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




దుబ్బాకలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు, పక్కన బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి, వేదికపై బీఆర్ఎస్ శ్రేణులు

# మెదక్‌లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ తథ్యం

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక టౌన్, మార్చి 29: మెదక్ లోక్‌సభ సీటును గెలుచుకొని బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాకలో శుక్రవారం జరిగిన ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రెండుసార్లు భారీ మెజార్టీతో గెలిపించి తనను పార్లమెంట్‌కు పంపిన మాదిరిగానే ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలన్నారు. రఘునందన్‌రావును గతంలోనూ చిత్తుగా ఓడించినప్పటికీ ఆయనకు సోయి రావడం లేదన్నారు. సమావేశాల్లో చిల్లరగా మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, ఆది ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. తనను మాజీ మంత్రిని, మాజీ ముఖ్యమంత్రిని ఇష్టానురీతిలో మాట్లాడుతూ సంస్కారహీనుడిగా రఘునందన్‌రావు మారాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బిడ్డా... నేను కూడా బూతులు కూడా మాట్లాడగలను. నాకంటూ సంస్కారం ఉంది'. పార్లమెంట్‌లో మాట్లాడలేదని రాష్ట్రానికి ఏమీ చేయలేదని ఓ అజ్ఞానిలా మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. 17 మంది ఎంపీల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎక్కువ ప్రశ్నలు వేసి మాట్లాడిన విషయాన్ని పార్లమెంట్ వెబ్‌సైడ్‌లో తెలుసుకోవాలని సూచించారు. తన హయాంలోనే మెదక్‌కు రైలు వచ్చిందని, సిద్దిపేట-గజ్వేల్‌కు రైలు, సిద్దిపేటలో కేంద్రీయ విద్యాలయం, మెదక్-ఎల్కతుర్తి రోడ్డు విస్తరణ, నర్సాపూర్-బాలానగర్ రోడ్డు పూర్తి చేయించానని రఘునందన్‌రావు పై మండిపడ్డారు. సంగారెడ్డి-కొండాపూర్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి, బోయిన్‌పల్లి-రామాయంపేట రోడ్డులో నాలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, తుఫ్రాన్, చేగుంటలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, చేగుంట-మెదక్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, 18 రైల్వే అండర్‌పాస్‌లు, మెదక్ రైలు సంగారెడ్డి-జోగిపేట వరకు రూ.15 కోట్ల మంజూరు వంటి పనులు చేయించానని, పనుల వివరాలను పార్లమెంట్ వెబ్‌సైట్‌లో తన పేరున మంజూరైనట్లు ఉంటాయని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. బీజేపీ ఎంపీలు ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలు చేయడం గొప్ప కాదని ప్రజల మన్ననలు పొందినప్పుడే నిజమైన నాయకుడవుతారని రఘునందన్‌రావు గుర్తించాలన్నారు. ఐదేండ్ల పాటు దుబ్బాకను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీని అందజేసి పార్లమెంట్‌కు పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. గెలిచిన నెల రోజుల్లోనూ వంద కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన తనకు దుబ్బాక ప్రాంతంతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని, ప్రతిఒక్కరూ తనను గుర్తుంచుకుంటారన్నారు.ఎంపీగా తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేయడంతో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపే భాగ్యం కలుగుతుందన్నారు. ఏడు నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు వినియోగించుకునేలా ఫంక్షన్‌హాళ్లు నిర్మిస్తానన్నారు.



దుబ్బాకలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

## బక్రిచెప్యాలలో కనువిప్ప



బక్రిచెప్యాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ విద్యాసాగర్

సిద్దిపేట అర్బన్, మార్చి 29 : మండలంలోని బక్రిచెప్యాలలో గురువారం రాత్రి సిద్దిపేట త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ఆత్మహత్యలు చేసుకొని కుటుంబాన్ని రోడ్డున పడవేయవద్దని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే భారత ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా.. విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు, కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'బూర'ను గెలిపించాలి



ఐనాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొమురవెల్లి, మార్చి 29: భువనగిరి బీజేపీ లోక్‌సభ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ మండలాధ్యక్షుడు బూర్గోజు నాగరాజు, జనగామ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఐనాపూర్‌లో ఉపాధిహామీ కూలీలను వారు కలిసి బీజేపీగా ఓటు వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో లాభార్థి సంపర్క్ యోజన మండల కన్వీనర్ దండ్యాల భిక్షపతిరెడ్డి, నాయకులు బచ్చల నర్సింహులు, ఘనబోయిన నర్సింహులు, కొయ్యడ మల్లేశంగౌడ్, ఎక్కలదేవి మధుయాదవ్, బ్రహ్మాండ్లపల్లి బాబు, ఈగ కనకయ్య, ఘనబోయిన విజయ, బచ్చల రాజు, మెరుగు శరత్‌బాబు పాల్గొన్నారు.

## దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి



ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం

సిద్దిపేట, మార్చి 29: సిద్దిపేట శ్రీ మహా రేణుకాఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవంలో శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిద్దిపేట గౌడ సంఘం సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.



మండలంలోని పీర్లపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీమల్లికార్జున రేణుకాఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో యాదవ కులస్తులు పాల్గొన్నారు. -జగదేవ్‌పూర్, మార్చి 29



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

## ముట్రాజ్‌పల్లిలో ఇఫ్తార్ విందు

గజ్వేల్, మార్చి 29: గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో శుక్రవారం మాజీ కౌన్సిలర్ వాసింఖాన్ ఇంట్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రాణించాలి

సిద్దిపేట, మార్చి 29: విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని సిద్దిపేట అర్బన్ మండలం ఎంఈవో యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆద్యపాఠశాల రెండో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆద్యపాఠశాల యజమాని మాధవిలతా రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా అనుపమ, సౌజన్య హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభ కనబర్చాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట కమాన్, మార్చి 29: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజలారాజనర్సు అన్నారు. శ్రీవాణి విద్యా సంస్థలు విద్యారంగంలో అడుగుపెట్టి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిద్దిపేట క్రికెట్ మైదానంలో నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి శుక్రవారం బహుమతులు అందజేశారు. కౌన్సిలర్లు మల్లికార్జున్, సద్ది నాగరాజురెడ్డి, వడ్లకొండ సాయికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గౌడ్, సురేశ్, రవీందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు, మాచాపూర్ మాజీ సర్పంచ్ బాబు, వేలేటి రాజారెడ్డి, ఉపసర్పంచ్ సురేశ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 29: మద్దూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ ఆలయంలో శనివారం నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం పెద్దలు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజులు జరిగే ఈ ప్రతిష్ఠాపనోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

## కార్యవర్గ సభ్యుడిగా మనోహరాచార్యులు



మనోహరాచార్యులు

వర్గల్, మార్చి 29: తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఐక్యవైదిక కార్యవర్గ సభ్యుడిగా వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామానికి చెందిన తిరుమల మనోహరాచార్యులును నియమించినట్లు రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌శర్మ, వెంకటరమణశర్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల మనోహరాచార్యులు మాట్లాడుతూ కుల, మత, తారతమ్యం లేకుండా సంఘం తరపున తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు



గొడుగు స్వామి

గజ్వేల్, మార్చి 29: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేసే పార్టీలను ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు గొడుగు స్వామి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మెదక్ లోక్‌సభ స్థానాన్ని తప్పకుండా బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని, అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరిపంటకు సాగునీళ్లు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులను గోదావరి జలాలతో నింపి తాగు, సాగునీటికి ఎలాంటి సమస్య లేకుండా చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సాగునీటి అందించి వేసిన పంటలను కాపాడాలన్నారు.

FORM NO. 29
PROCLAMATION OF SALE (ORDER XXI RULE 66)
IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE AT KARIMNAGAR
E.P No. [145] OF 2019
IN
O.S No.[81] OF 2015

**Between:**
Kondam Balreddy ...Decree-Holder/Plaintiff
And
Jakkani Vijay Kumar @ Vijay And Other's ...Judgement-Debtors/Defendant
To
The Nazir of the court

Notice is hereby given that, Under Rule 64 of Order XXI of the code of Civil Procedure Code, 1908 an order has been passed by this Hon'ble court for the sale of the attached property mentioned in the annexed schedule in satisfaction of the claim of decree holder in the suit mentioned in the margin, amounting with costs and interest up to date of sale of the sum of

Suit No. 81 of 2015 decided by the court of Prl Dist Judge, Karimnagar in which Kondam Bal Reddy are the plaintiffs and Jakkani Vijay Kumar @ Vijay & Other's defendent.

The sale will be by public auction and the property will be put up for sale in the lots specified in the schedule the sale will be of the property of the Judgment Debtors above named as mentioned in the schedule below: and the liabilities and claims attaching to the said property, so far as they have been ascertained, are those specified in the schedule against each lot.

In the absence of any order of postponement, the sale will be held by PRL DIST JUDGE at the monthly sale commencing at 2-30 pm O'clock on the 22-04-2024 at Dist. Court premises the event, however of the debt above specified and of the costs of the sale being rendered or paid before the knocking down of any lot the sale will be stopped.

At the sale the public generally are invited to bid either personally or by duly authorized agent No. Bid by, or on behalf of the judgment creditors above mentioned, however, will be accepted nor will any sale to them be valid without the express permission of the court previously given. The following are the further.

**CONDITIONS OF SALE**

1) The particulars specified in the schedule below have been stated to the best of the information of the court, but the court will not be answerable for any error, misstatement or omission in this proclamation.

2) The amount by which the biddings are to be increased shall be determined by the officer conducting the sale. In the event of any dispute arising as to the amount bid, or as to the bidder, the lot shall at once be again put up to auction.

3) The highest bidder shall be declared to be the purchaser of any lot provided always that he is legally qualified to bid, and provided that it shall be in the discretion of the court or officer holding the sale to decline acceptance of the highest bid when the price offered appears so clearly in adequateas to make it advisable to do so.

4) For reasons recorded, it shall be in the discretion of the officer conducting the sale to adjournit subject always to the provisions of Rule 69 of Order XXI.

5) In the absence of movable property the price of each lot shall be paid at the time of sale or as soon after as the officer holding the sale directs and in default of payment the property shall forthwith be again put up and re-sold.

6) In the case of immovable property the person declared to be the purchaser shall pay immediately after such declaration a deposit of 25 percent on the amount of his purchase money to the officer conducting the sale, and in default of such deposit the property shall forth with be put up again and resold.

7) The full amount of the purchase money shall be paid by the purchaser before the court closes on the fifteenth day after the sale of the property, exclusive of such day, or if the fifteenth day be a Sunday or other holiday then on the first office day after the fifteenth day.

8) In default of payment of the balance of purchase money within the period allowed, the property shall be re sold after the issue of a fresh notification of sale. The deposit, after defraying the expenses of the sale may, if the court thinks fit be forfeited to government and the defaulting purchaser shall forfeit all claim to the property or to any part of the sum for which it may be subsequently sold.

Given under my hand and seal of the court this 26th Day of March 2024.

Sd/-
PRL. DISTRICT JUDGE
KARIMNAGAR

**SCHEDULE OF PROPERTY**

| Number of lot | Description of Property to be sold, with thename of the owner where there are more judgement debtors then one | the Revenue assesses upon yhe estate, if the property to be sold is an interset in an estate or a part of an estate paying revenur to government | Details of any encum brances to which the property is liable | Claims if any which have been put forword to the property partculers bearing on its nature and value is | The Value of the property as stated by the decree holder | The Value of the property as stated by the Judgement debtors |
|---|---|---|---|---|---|---|
| 1 | The schedule of property in respect of the RCC building bearing No. 20-26/1, 20-26/2 and 20-26/3 building structures including its open place abutting towards East-Northern side to the stated houses total measuring to an extent of 659.94 Sq yards comprised in single compact located in respect of Sy No. 1/A, situated at Husnabad comprised in single compact situated at Husnabad village and madal of Karimnagar district having the boundaries. **East:** Open place and house of Koyada Narsaiah H.No. 20-27. **West:** House of Boddu Vijaya H.No. 20-26 **North:** Open place of Chamanthula Chadraiah & House of Rachapalli Kumuraiah. **South:** Gramapanchayat Road | | | | | |
| | TOTAL | | | Rs.1,27,65,000/- | Rs.1,27,65,000/- | Rs. Nill |

Sd/-
PRL. DISTRICT JUDGE
KARIMNAGAR



హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లోని బీలీవర్స్‌చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



సిద్దిపేట టౌన్: సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

# భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

**జిల్లా వ్యాప్తంగా చర్చిల్లో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు**

జిల్లావ్యాప్తంగా క్రైస్తవులు గుడ్‌ఫ్రైడ్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. శుక్రవారం చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తుకు సంబంధించిన భక్తిగీతాలు ఆలపించారు. పాస్టర్లు, ఫాదర్లు కీస్తు చరిత్ర, బోధనలు వినిపించారు. ఏసుప్రభువు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. సమాజంలో మార్పును తీసుకువచ్చేందుకు ఏసుప్రభు ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు.
- సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, మార్చి 29



మద్దూరు(ధూళిమిట్ట): లద్నూర్ చర్చిలో క్రీస్తు బోధనలు వినిపిస్తున్న పాస్టర్



మద్దూరు(ధూళిమిట్ట): లద్నూర్ చర్చిలో క్రీస్తు బోధనలు వినిపిస్తున్న పాస్టర్